


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 87 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం 04 జనవరి 2026

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

**తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది: పవన్ కల్యాణ్**

**పోరాట పటిమ, చైతన్యం, తెగింపు తెలంగాణ నుంచే వచ్చాయన్న పవన్ కల్యాణ్**

**పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని జనసైనికులకు సూచన**



తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ప్రసాదించిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని ఆయన అన్నారు.రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పోటీ చేయడం మాత్రం అలవాటు చేసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరూ శత్రువులు కాదని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని, విధానాలపైనే అని అన్నారు.ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే జనసేన రాజకీయాల్లో పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జన సైనికుడిపై ఉందని అన్నారు. వంద మైళ్ల దూరం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తల సమావేశంలో ఆయన సూచించారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కల్యాణ్ అన్నారు. కష్టకాలంలో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని ఆయన అన్నారు.

# తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదు

**-ముఖ్యమంత్రి ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీత**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. 'జనంబాట'లో భాగంగా ఆమె సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆమె ఆరోపించారు. తన పర్యటనలో భాగంగా ఆమె వివిధ వర్గాల ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధిలో తాను ఎలాంటి పాత్ర



పోషించాలనే విషయంపై దృష్టి సారించానని ఆమె అన్నారు. అర్వపల్లి మండలంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించినట్లు తెలిపారు. గత ఏడాది తుపాను వచ్చి పాఠశాల మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని, కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

# భోగాపురం విమానాశ్రయం ఘనత జగన్‌దే

**-ఉత్తరాంధ్ర ప్రజల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కితాబు**

**-ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయని వ్యాఖ్య**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన ఘనత పూర్తిగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కొనియాడారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూ సమీకరణ, భూ వివాదాల పరిష్కారం అన్నీ జగన్ హయాంలోనే జరిగాయని అమర్నాథ్ గుర్తుచేశారు. భూములు ఇచ్చిన రైతులు, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో దాదాపు రూ. 1,100 కోట్ల భారీ పరిహారాన్ని జగన్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇది గత ప్రభుత్వాలు చేయలేని పని అని వ్యాఖ్యానించారు.2023 మే 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు జగన్ శంకుస్థాపన చేశారని, 2025 డిసెంబర్ నాటికి తొలి విమానం ల్యాండ్ అయ్యేలా జీఎంఆర్ సంస్థకు స్పష్టమైన టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అదే ప్రణాళికలో భాగంగానే ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.అయితే ఎన్నికల ముందు ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టేందుకు 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు హడావిడిగా శంకుస్థాపన చేశారని అమర్నాథ్ ఆరోపించారు. మొత్తం 2,700 ఎకరాలు అవసరమైతే, చంద్రబాబు హయాంలో 250 ఎకరాలు కూడా సేకరించలేదని తీవ్ర విమర్శలు చేశారు.జగన్ చేసిన కష్టాన్ని, ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితాన్ని తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనికి అసలు శిల్పి జగనేనని చెప్పారు.



# వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరం



రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానిపై ఆయన చేసిన వ్యాఖ్యలు హేయమైనవని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు శ్రమిస్తూ, అంతర్జాతీయస్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచుతున్న నాయకుడు మోదీ అని కొనియాడారు.అలాంటి ప్రధానిపై కూనంనేని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ దివాలాకోరుతనాన్ని బయటపెట్టాయని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కూనంనేని వంటి వారు చేస్తున్న వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాని మోదీపై కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్ రెడ్డి సభాపతిని కోరారు.కాగా, కూనంనేని సాంబశివరావు శాసనసభలో మాట్లాడుతూ, మోదీ మైండ్‌ను టెస్ట్ చేయించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం:

**- పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం-బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు**

**-దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి**

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్-డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (జవీ×జు) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది.దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ. 26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం



వాటాను ఆకర్షించడం గమనార్హం

# అద్భుత క్రీడా స్ఫూర్తికి వేదికైన జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ సాధన కుటీర్.

## -సాధన కుటీర్ లో అట్టహాసంగా ప్రారంభమైన వివేకా బ్యాడ్మింటన్ టోర్నీ -2026.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-టీం శతాబ్ది ఆధ్వర్యంలో వందేమాతరం రచించబడి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని జ్ఞాన సరస్వతి ఫౌండేషన్, కలాం ఫౌండేషన్, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో "వివేకా బ్యాట్మింటన్ టోర్నమెంట్" ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ నాగయ్య, ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ అచ్చుత్ లు హాజరయ్యారు. టోర్నమెంట్ ని ఉద్దేశించి వచ్చిన పెద్దలు బ్యాడ్మింటన్ ఆట ద్వారా యువ క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని, అదే మాదిరిగా మధ్య వయస్సు ఉన్న వాళ్లకు ఫిట్నెస్ లెవెల్స్ పెంచుతుందని, క్రీడల ద్వారా దేశ ప్రతిష్టత పెరుగుతుందని తెలిపారు. గ్రామీణ క్రీడా కారుల ప్రతిభను గురించి ప్రోత్సహించాలనే సదాశయ స్ఫూర్తితో జ్ఞాన సరస్వతి ఫౌండేషన్క్రీడా శిబిరాలు నిర్వహించ బడుతున్నాయి. అదే స్ఫూర్తితో ఈ అద్భుత టోర్నమెంట్ కోసం సాధన కుటీర్ వేదిక కావడం మంచి అవకాశంగా భావిస్తున్నామని జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ సాదనా కుటీర వ్యవస్థాపకులు, సదా వెంకట్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో 60



టీమ్స్ రెండు విభాగాల్లో వయస్సు 40లోపు 40 పై పాల్గొన్నారు. నేటితో లీగ్ మ్యాచ్స్ ముగిసింది. జనవరి 6 మంగళవారం ఉదయం ఫైనల్స్ నిర్వహించిన తర్వాత గెలిచిన వారికి 2 విభాగాలలో మొదటి బహుమతి 5,000/- రూపాయలు రెండవ బహుమతి 2,000/ రూపాయలతో పాటు మేమెంటోస్, ప్రశంస పత్రాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ సభ్యులు బుచ్చయ్య, టేకీ రైడ్ ప్రతినిధులు మహేష్ గరినే, టీం శతాబ్ది సభ్యులు 40 మంది పాల్గొన్నారు




# సర్కిల్ కార్యాలయాన్ని రాగన్నగూడకు తరలించడంపై భగ్గుమన్న ఆదిభట్ల ప్రజలు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఆదిభట్ల మున్సిపల్ సర్కిల్ కార్యాలయం-15 ఆదిభట్ల సర్కిల్ నుండి తొలగించడం దాని గురించి ఆల్ పార్టీస్ కలిసి శనివారం ధర్నా నిర్వహించారు. సర్కిల్ ఏమో మాది కార్యాలయం ఏమో రాగన్నగూడ ఇదెక్కడి న్యాయం ఒక్కసారి గెజిటెడ్ ప్రభుత్వం రిలీజ్ చేసిన తర్వాత మార్చటానికి వీలు లేదు. ప్రభుత్వం నుండి కార్యాలయాన్ని మార్చాలని ఎలాంటి ఆదేశాలు రాకున్నా మరి ఎవరి బలంతో ఆదిభట్లలో ఉన్నటువంటి ఆఫీసును రాగన్నగూడకి ఎలా తరలించారు అని ఆదిభట్ల ఆల్ పార్టీ నాయకులు, ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యదవతదంగా ఆదిభట్ల సర్కిల్ లోనే కార్యాలయం ఉండాలి ఇక్కడ నుండే పనులు జరగాలి ఆఫీసర్ ఇక్కడే ఉండాలి అని చెప్పి అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకుని ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సౌత్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న డాక్టర్. పాతూరి స్వప్నశ్రీ




అక్షర విజేత మసాయిపేట్ మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి ఎం యు పి ఎస్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు గా బోధన చేస్తూ విద్య రంగంలో చేసిన విశిష్ట సేవలకు గాను డాక్టర్ పి. స్వప్న శ్రీ కీ సౌత్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. గ్రామంలోని విద్యార్థులు ఉపాధ్యా యులు మరియు గ్రామస్తులు మా గ్రామం నుంచి అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. సావిత్రి బాయి పూలె 195 వ జన్మదినం సందర్భంగా విజయవాడ లో తుమ్మల పల్లి కళాక్షేత్రం , గురు చైతన్య ఉపాధ్యాయ సంఘము ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమశీ లో తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మహిళ ఉపాధ్యాయులు, గురు చైతన్య ఉపాధ్యాయ సంఘము, బీ సీ వై అధ్యక్షులు రామచంద్ర యాదవ్,ప్రముఖులు పాల్గొన్నారు.




# అంగడి కిష్టాపూర్ పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

### చిన్నారుల విద్యకు బలమైన పునాది విద్యాభివృద్ధికి నూతన దిశ చూపుతున్న పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్:సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగడికిష్టాపూర్లో ప్రీప్రైమరీ స్టాల్, నూతన లైబ్రరీ మెగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ అధ్యక్షతన ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మండల విద్యాధికారి వెంకట రాములు హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై వారి నిబద్ధత స్పష్టంగా కనిపించిందనీ ప్రీప్రైమరీ స్టాల్ ప్రారంభం చిన్నారుల విద్యకు బలమైన పునాది వేయడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.చిన్న వయసులోనే పిల్లలకు ఆటలతో కూడిన అభ్యాసం అందించడం ద్వారా వారి మేధస్సు, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు మెరుగుపడతాయనీ. అలాగే నూతనంగా ప్రారంభించిన లైబ్రరీ విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించి, జ్ఞానవిస్తరణకు దోహదపడుతుందన్నారు.పుస్తకాలతో మమేకమయ్యే అలవాటు విద్యార్థులను భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుందనీ అభిప్రాయపడ్డారు.అదేవిధంగా మేఘా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ద్వారా పిల్లలకు పోషకాహారం ప్రాధాన్యతను తెలియజేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయల పని తీరుకు నిదర్శనగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమాలు విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, జీవన నైపుణ్యాలతో ముడిపెట్టేలా రూపుదిద్దుకున్నాయనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మండల విద్యాధికారి వెంకట రాములు లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండల్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి ఉప సర్పంచ్ సురేశ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ నరేందర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.



# హకింపేటకు దశాబ్దాల తర్వాత బి టి రోడ్డు ఏర్పాటు

అక్షర విజేత మాసాయిపేట మెదక్ జిల్లా మాసాయిపేట మండలం హకీంపేట గ్రామానికి నూతనంగా బీటీ రోడ్డు వెయ్యడం జరిగింది. దశాబ్దాల కాలం నుంచి ఆ గ్రామానికి రోడ్డు మార్గం లేక ప్రజలు చాలా అవస్థలు పడడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వానికి అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోడ్డు మార్గము మాసాయిపేట మండల కేంద్రం నుంచి నేరుగా హక్కింపేట్ గ్రామం వరకు వరకు బి టీ రోడ్డు ఉపయోగంలోకి రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# సంగెం రాజు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నిక.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా యాచారం మండలం నానక్ నగర్ గ్రామానికి చెందిన సంగెం రాజు నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ సంగెం రాజును ప్రకటించి ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కు కోసం ఆర్.కృష్ణయ్య చేసే ప్రతి ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. బీసీల ఐక్యత, బీసీ సమస్యల పరిష్కారం, సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నానక్ నగర్ సర్పంచ్ సంగెం చైతన్య, ప్రవీణ్ అభిలాష్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గురునానక్ కళాశాల ఎదుట బిజెపి మహా ధర్నా.

### -యాజమాన్యం వేధింపులకు విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం.

### -మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో ఉన్న గురునానక్ కళాశాలలో ఇటీవల ప్రథమ సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం పట్ల కళాశాల ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ... కోటి కళలతో, తల్లిదండ్రుల ఆశలతో విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలలో చేరితే యాజమాన్యం వేధింపులకు తాళలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన అన్నారు. తక్షణమే యాజమాన్యం పూర్తి బాధ్యతలు వహిస్తూ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని రాబోయే కాలంలో యాజమాన్యం తీరు మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యాల భాస్కర్, నాయని సత్యనారాయణ, టేకుల రామ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి, నారాయణ యాదవ్, ఎస్సీ మోర్చా నాయకులు రమేష్, మహిళా మోర్చా నాయకులు, యువమోర్చా నాయకులు మండల బిజెపి అధ్యక్షులు, మున్సిపల్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న టీచర్ జ్యోతి

### -ఇళ్లు కాలిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టీచర్ జ్యోతి

అక్షర విజేత గజ్వేల్:సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి ఇళ్లు కాలిపోయిన నిరుపేద కుటుంబం దేశమైన మల్లయ్య కుటుంబానికి శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా టీచర్ జ్యోతి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు, ఈ సందర్భంగా టీచర్ జ్యోతి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని మా వంతు చిరు సహాయంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలవడం జరిగిందని ఇంకా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించేవారు వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు కాగా టీచర్ వృత్తిలో కొనసాగుతూ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టీచర్ జ్యోతిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామచంద్రం, గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, కార్యదర్శి సిద్దేశ్వర్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్,సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త,మహనీయుల ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాలని




యాదగిరి,కో కన్వీనర్ కనకరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు విద్య కు మొదటి ప్రాధాన్యతను కేటాయించాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.-నాటు వైద్యాన్ని నమ్మకుండా, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలి.**

**- ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనపై జిల్లా పోలీసులకు సహకరించాలి.- అభివృద్ధి చెందాలంటే సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలని సూచన.**

**- డెడ్రా గ్రామం, కోలాం గూడా లలో ఉచిత వైద్య శిబిరం,దుప్పట్ల పంపిణీ.-మారుమూల ఆదివాసి గ్రామాల ప్రజలకు 500 దుప్పట్లను ఉచితంగా పంపిణీ.**

**వైద్య శిబిరం నందు పాల్గొన్న మాన్కాపూర్, గోసాయి,గిరిజై, ఇంద్రానగర్, బద్దు నాయక్ తండ, భూతాయి కె గ్రామాల 200 ఆదివాసి గిరిజన ప్రజలు.**

**జనరల్ మెడిసిన్, జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, డెంటల్ లలో ఉచిత వైద్య సేవలు.-ఆదివాసి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి.**

**పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు అందజేత. యువత కై త్వరలోనే జాబ్ మేళా, హైదరాబాద్ నందు ఉద్యోగాలు చేయడానికి బయటకు వెళ్లాలని సూచన.**

అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోనీ డెడ్రా మరియు పలు గ్రామాలలో ,మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని, వైద్య సదుపాయాలు మరింత చేరువ చేసే ఉద్దేశంతో మరియు చలి కాలం దృష్ట్యా, డెడ్రా గ్రామం నందు ఆదివాసీలకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం నందు మాన్కాపూర్, గోసాయి,గిరిజై, ఇంద్రానగర్, బద్దు నాయక్ తండ, భూతాయి కె గ్రామాల 200 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం, ఆదిలాబాద్ నుండి ప్రముఖ ప్రైవేటు వైద్యుల సహాయంతో నిష్ణాతులైన డాక్టర్ల చే నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరం నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యత కేటాయించాలని, నాటు వైద్యాన్ని నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. అభివృద్ధిని కోరుకునేవారు సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలని, అలాంటి వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలన కై జిల్లా పోలీసులు చేస్తున్న పోరాటంలో, ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని, గంజాయి పండించడం, రవాణా చేయడం, సేవించడం, చట్టరీత్య నేరమని, గంజాయి అలవాటు పడిన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్సను అందజేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఆదివాసి యువత కోసం ప్రత్యేకంగా, త్వరలోనే జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు పాల్గొని వరంగల్ హైదరాబాద్ లాంటి నగరాలలో ఉద్యోగాల కై వెళ్లవలసి ఉంటుందని, గ్రామాలను వదిలి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలను సాధించి గ్రామాల పేరును, కీర్తి ప్రతిష్టలను పెంచేలా కష్టపడి చదవాలని సూచించారు. డెడ్రా గ్రామంలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. అదేవిధంగా డెడ్రా మరియు కోలాంగూడ గ్రామాలలో ప్రజలకు 500 దుప్పట్లను పంపిణీ చేసి ఆదివాసీలకు చలికాలంలో తోడ్పాటు ను అందించారు.రెండు గ్రామాలలో ఏర్పాటుచేసిన ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొనడం జరిగింది. మొదటగా ఆదివాసి సాంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీ, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి లకు గ్రామ ప్రజలు ఘనంగా



స్వాగతం పలికారు. అదేవిధంగా ఆదివాసీలు తమ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ, ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించాలని, ప్రజలు ఎలాంటి వైద్య సేవల కైనా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలి అన్నారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. యువత మంచి విద్య తో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి, గ్రామాల,ప్రజల అధివృద్ధి కి సహాయ పడాలని తెలిపారు. ఆదివాసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది,



ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్సైలు సంజయ్ కుమార్, శ్రీ సాయి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదిలాబాద్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటరెడ్డి, మరియు డాక్టర్లు అభిజిత్, శిల్పా సందీప్, హేమలత, స్వాతి, సందీప్ రెడ్డి, సాయి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య బృంద సభ్యుడు శాంత రాజ్, డెడ్రా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, లింగు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకం

## -అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి

అక్షర విజేత,పెద్దశంకరంపేట్పెద్ద శంకరంపేట్ ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన సప్తశక్తి సంగమం మాతృ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఇంటికి పునాది లాంటివారు అని ఇంటి తో పాటు సమాజ అభివృద్ధికి కూడా మహిళలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్నచిన్న సమస్యలు ఏమైనా ఉంటే సర్దుకుపోవాలని పేర్కొన్నారు. మహిళలు వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం లో మహిళలు కీలకపాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ దుర్గా వాహిని ఉత్తర ప్రాంత సంయోజక్ అనసూయ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో మహిళలకు ఎంతో గౌరవం ఉందన్నారు. మహిళలు ప్రతి ఇంటిలో రామాయణం మహాభారతం భగవద్గీత పాటించాలన్నారు. కుటుంబ సభ్యులకు పిల్లలకు రామాయణ మహాభారత భగవద్గీత లను బోధించడం ద్వారా చిన్నారులలో ఉన్నత విలువలు పెంపొందించడం జరుగుతుందన్నారు. మన భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మికత వైపు నడిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాల వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్ వైద్యాధికారులు సుష్మ శ్వేత. వి హెచ్ పి మహిళా అధ్యక్షురాలు కలాలి రాజేశ్వరి



పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్ ప్రధాన కార్యదర్శి క్రాంతి లాల్ ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ. ప్రబంధ కార్మిక సభ్యులు. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి శ్రీనివాస్ పున్నయ్య ప్రకాశం రవి వర్మ సీతారామారావు దేశ్పాండే. సతీష్ గౌడ్. అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



అక్షర విజేత గజ్వేల్సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామపంచాయతీలో శనివారం రోజు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్,మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మర్కుక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని,గొప్ప సంఘ సంస్కర్త,స్త్రీ అభ్యుదవాది అని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్ నరేష్,రాజు,గ్రామస్తులు అర్ధం లక్ష్మణ్,రాజేష్ గౌడ్,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్య తోనే సావిత్రి బాయి పూలే ఆశయ సాధన

అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మహనీయుల ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి, కో,కన్వీనర్ కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మహిళా విద్యకు పునాదులు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. చేబర్తి గ్రామ మహనీయుల ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి,కో,కన్వీనర్ కనకరాజు, మాజీ జెడ్పిటిసి రామచంద్రం, గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, పాలకవర్గం కలసి సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, స్త్రీలకు చదువు అవసరం లేదని భావించిన కాలంలోనే సావిత్రిబాయి మహిళలకు విద్య అందించి సమాజాన్ని మేల్కొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కులవ్యవస్థ, లింగ వివక్షకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం నేటికీ ఆదర్శమని తెలిపారు.ముఖ్యంగా బాలికల విద్య, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. నేటి యువత సావిత్రిబాయి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని చదువు, సమానత్వం, సామాజిక బాధ్యతల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించి అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ



కార్యక్రమంలో కార్యదర్శి సిద్దేశ్వర్, గ్రామ ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్,సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు,టీచర్ శ్రీధర్, మహిళా ఉపాధ్యాయులు గ్రామ వార్డు సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం





.అక్షర విజేత,చిన్నబావి .చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామం అంగన్వాడీ కేంద్రం లో గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ఒక పూట భోజనం అందించడంతో పాటు, ఇంటికి తీసుకెళ్లే రేషన్ రూపంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు శ్రీమంతం చేశారు. తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే చిన్నారుల సరైన ఎదుగుదల కోసం పౌష్టికాహారం ఎంత ముఖ్యమో వివరించారు. గూడెం సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగోటం శోభ గోవర్ధన్ సెక్రెటరీ విక్రమ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, పనితీరును సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనశీ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం గర్భిణులు, శిశువుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగోటం శోభ గోవర్ధన్,అంగన్వాడీ టీచరు ఆశా కార్యకర్తలు, యూ పి ఎస్ హెడ్మాస్టర్,గర్భిణులు, బాలింతలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే

అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:అధునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే సాత్నల, మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా టీచర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానంచేశారు.ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతు భారత దేశ భారతీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే, భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది అని అన్నారు.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు అని తెలియజేశారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. మహాత్మ జ్యోతి రావు పూలే ద్వారా చదువుకుని బాలికా విద్య చాలా అవసరమని భావించి తన భర్త సహకారంతో బాలికా పాఠశాలలను నెలకొల్పినది తన భర్త ద్వారా చైతన్య వంతం అయినప్పటికీ తన స్వంత వ్యక్తిత్వంతో ప్రకాశించి, తనకుతానే సాటిగా నిలచిన మహిళామణి సావిత్రి బాయి అని అన్నారు.ఉపాధ్యాయురాళ్ళు జ్యోతి, జయశ్రీ, ఉపాధ్యాయులు లక్ష్మణ్, గంగన్న, పెంటపర్తి ఊశన్న, మూనాహిద్, పోచ్చిరాం మరియు హిందు, యశోద, హిరాబాయి, సూరజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే

### మహిళా విద్యను ప్రోత్సహించిన మహోన్నత మూర్తి రాష్ట్ర అధ్యక్షులు సంబోజి శేఖర్





విజేత,చొప్పదండి :సావిత్రిబాయి పూలే ఆదర్శమూర్తిగా సమాజానికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంభోజి శేఖర్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం పేరెంట్స్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు మహాత్మారావు జ్యోతి పూలే సహకారంతో విద్య నేర్చుకొని మహిళ విద్యకు శ్రీకారం చుట్టిన మహానియురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు ఆనాటి కాలంలో స్త్రీలు చదువుకోకూడదనే నిబంధనలు ఉన్నాయని వాటిని లెక్క చేయక చదువుకొని పాఠశాలలను స్థాపించి ఎన్నో సామాజిక సేవలను అందించి సంఘసంస్కర్తగా పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నారని గుర్తు చేశారు సావిత్రిబాయి జయంతి సందర్భంగా గురుకులంలో తొమ్మిదో తరగతి చదువుతున్న సంబోజి భాను హర్ష సావిత్రిబాయి వేషధారణలో పలువురిని ఆకట్టుకుంది పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ పాము వెంకటరమణ సంబోజి సునీల్ మాట్లాడుతూ సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలని సూచించారు ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న జూనియర్ వైస్ ప్రిన్సిపల్ దీప్తి పలువురు గురుకుల ఉపాధ్యాయినీలు విద్యార్థులు పాల్గొన్నారు

## పెండ్లి రఘువీర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పడిపూజ



అక్షర విజేత మరిపెడ: మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మరిపెడ మండలం రాంపురం గ్రామంలో వారి నివాసం వద్ద శుక్రవారం ఘనంగా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య సాగగా, కుటుంబ సభ్యులు మరియు ఆహ్వానితులు పాల్గొన్నారు.

## పిల్లలను పనుల్లో పెట్టుకోవద్దు




అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ మరికల్ఆపరేషన్ స్మైల్ లో భాగంగా శనివారం రోజు మరికల్ పట్టణంలో పలు దుకాణాలను తనిఖీలు నిర్వహించి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేశామని, వారిని కౌన్సిలింగ్ కోసం నారాయణపేట బాల రక్ష భవనం కి తీసుకెళ్లామని, పిల్లలను పనుల్లో పెట్టుకున్న యజమానులను చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్మైల్ టీమ్ సభ్యులు శ్రావణ్ కుమార్ తెలిపారు...

## మురుగు కాల్వను పరిశీలించిన ఏఈ





అక్షరవిజేత,రాయికోడ్:సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కాలువలు సరిగ్గా లేక చాలరోజులుగా దుర్గంధం వెదజల్లుతూ ప్రధాన రహదారిపై నుండి మురుగు నీరు పారుతుండడంతో వాహనదారులు,దుకాణాదారులు,ఇంటి యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో గ్రామ సర్పంచ్ బలమ్మోళ్ల రాధాతుకారం,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ తో కలిసి శనివారం అసిస్టెంట్ ఇంజనీరింగ్(ఏఈ) దేవయ్య కాలువను పరిశీలించారు,ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపడతామని అలాగే గ్రామంలో ఎక్కడైనా ఇలాంటి సమస్యలు ఉంటే సర్పంచ్ కు,పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## మండల అధ్యక్షునిగా కిషన్ గౌడ్...



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా కేసరి కిషన్ గౌడ్ ని ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సుగుణక్క ప్రకటించారు. ఈ సందర్భంగా కిషన్ గౌడ్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవిని అప్పచెప్పిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## గర్భిణీలకు పోష్టికాహారం అందజేసిన సర్పంచ్ పాత్లావత్ ఉష హర్యా నాయక్



అక్షర విజేత గోపాలపేట రేవల్లి : గోపాలపేట మండలం పాటిగడ్డ తండా గ్రామ పంచాయతీలోని ధర్మ తండాలో శనివారం అంగన్వాడి సెంటర్ నందు గ్రామ సర్పంచ్ పాత్లావత్ ఉష హర్యా నాయక్ ఆధ్వర్యంలో బాలింతలకు మరియు పిల్లలకు గుడ్లు మరియు బాలామృతం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు సంబంధించి పోషక ఆహారం పంపిణీ పై ఆరా తీశారు.ఆహారంలో సమతుల్యత, వైవిద్యం,పరిమితంగా ఉండే విధంగా చూసుకోవలన్నారు.కేలరీలు శృతిమించకుండా ఒకే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోకుండా ఆహార నియమాలను పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవలన్నారు. పిల్లలకు తల్లి పాలు 2 సంవత్సరాల వరకు తప్పకుండా ఇవ్వాలి అన్నారు. ఆకు కూరలు,కూరగాయలు,పండ్లు నిత్యం ఆహారంలో తీసుకోవాలన్నారు. నీళ్లను ఎక్కువగా తాగాలి,శుభ్రమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి అన్నారు.అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం రికార్డ్స్ కూడా తనిఖీ చేయడం జరిగింది. అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే పోషక పదార్థాలను బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజనీ రాందాస్, మెకానిక్ పుల్యా, లాలు పుల్యా, పుల్సింగ్, గోప్య, అశోక్, వార్డు మెంబర్ తులసి, అంగన్వాడీ టీచర్ లక్ష్మీ,ఎఎన్ఎం శివలీల,నారమ్మ, బుక్ కీపర్ సునిత మరియు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు

### మహిళల హక్కుల పోరాటానికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే గోపాలపేట సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్



అక్షర విజేత గోపాల్పేట రేవల్లి : మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి మహిళల ఆర్థిక స్వతంత్రానికి,కుల వివక్షతకు కృషి చేసిన మహనీయురాలని కర్రోళ్ళ స్వప్న భాస్కర్ సర్పంచ్ అన్నారు.శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం కర్రోళ్ళ స్వప్న భాస్కర్ మాట్లాడుతూ మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా మహిళలకు స్ఫూర్తి అని భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయురాలుగా సేవలు అందించారని అన్నారు. మహిళల విద్య కోసం కృషి చేస్తూ ఎన్నో పాఠశాలలు,సామాజిక సేవలు చేశారని కొనియాడారు. అనంతరం సర్పంచ్ స్వప్న భాస్కర్ ను స్కూల్ సిబ్బంది సన్మానించడం జరిగింది. సావిత్రిభాయి పూలే 195వ జయంతి సందర్భంగా గోపాలపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్రీడలు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ గని , ఎంఈఓ చంద్రశేఖర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రంగస్వామి,సురేందర్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ హనుమంతు నాయక్



అక్షర విజేత గోపాల్పేట్ రేవల్లి : వనపర్తి జిల్లా గోపాలపేట మండల పరిధిలోని జింకలబీడు తడా గ్రామ పంచాయితీలో శనివారం అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ హనుమంతు నాయక్ సందర్శించారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహార పంపిణీ, ఆరోగ్య సంరక్షణ, ప్రీ-స్కూల్ విద్య వంటి సేవలు సక్రమంగా అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు.అక్కడ ఉన్న వసతులు, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు..గర్భిణీ స్త్రీలకు సేవలు అందుతున్నాయా అని తెలుసుకున్నారు.అదే విధంగా తండాల్లోని గిరిజనులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ హనుమంతు నాయక్ మరియు అంగన్ వాడీ టీచర్ చంద్రకళ,ఆశ వర్కర్ మంగమ్మ, బుక్ కీపర్ ఎల్లయ్య మరియు తండా మహిళలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది..

# చదువుల మాత సావిత్రిబాయి పూలే మర్కూక్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




అక్షర విజేత గజ్వేల్ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ లో ప్రభుత్వ ఆదేశానుసారం ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న మహిళా ఉపాధ్యాయురాలు వందనా,ఫౌజియా,మాధవి,పి కవిత,బి.కవిత,శ్రీలత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితా,శైలజ,కంప్యూటర్ ఆపరేటర్ శ్రీలత,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శ్రీలత,గ్రామపంచాయతీ కార్యదర్శి శాంతి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,నూతన సర్పంచ్ రాణి మల్లేశం,ఉప సర్పంచ్ మహేష్,వార్డ్ సభ్యులందరూ ఎంపీడీవో విక్రమ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చేసిన గొప్ప పనులను గుర్తు చేసుకుంటూ మహిళల సాధికారత కోసం ఆమె చూపిన మార్గాన్ని నేటి విద్యార్థినీ విద్యార్థులు అందరూ అనుసరించి ఉన్నతంగా చదువుకొని ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేటట్లుగా ఉండాలని వక్తలు కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ కూడా విద్యార్థులు అందరూ క్రమశిక్షణ తో చదువుకోవాలని కోరారు.అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కలిసి నూతనంగా మర్కూక్ గ్రామపంచాయతీకి ఎంపికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి గ్రామాభివృద్ధి తో పాటు పాఠశాల అభివృద్ధి కూడా సహకరించాలని కోరారు.గ్రామంలో గల ప్రతి బడి ఈడు విద్యార్థి గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని,ప్రవేటు పాఠశాలకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలకి వచ్చే విధంగా పంచాయతీ పాలకవర్గాన్ని ప్రత్యేకంగా మహిళా సర్పంచ్ రాణిమల్లేశం ని కోరడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ రాణి మల్లేశం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులంతా క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని తెలియజేశారు.ప్రతి మనిషికి జీవితంలో క్రమశిక్షణ ముఖ్యమని తెలియజేయడం జరిగింది.ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యలు చదువుకుంటూ పక్కదారి పట్టకుండా చక్కటి చదువులు చదువుకోవాలని మంచి మంచి ఉద్యోగాలు చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి విక్రమ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం వందన ఫౌజియా ఆర్ శ్రీనివాసరావు,పద్మా రెడ్డి రమణారావు,గణేష్,మాధవి,కృష్ణ,కవిత,పి.కవిత,బుచ్చయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నరిత,శైలజ,జగన్నాథం,అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్రీలత,మునీరు కంప్యూటర్ ఆపరేటర్ శ్రీలత సి ఆర్ పి నాయక్ పాల్గొన్నారు.

## కమల్ కోట సర్పంచ్ ముత్యంరెడ్డి, పాలకవర్గానికి ఉపాధ్యాయుల సన్మానం.

..అక్షరవిజేత మామడ: గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన కమల్ కోట్ సర్పంచ్ రావుల ముత్యం రెడ్డిని,వార్డు సభ్యులు స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం రోజున నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలకు హాజరైన సందర్భంగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గ్రామభివృద్ధికి పాటు పడాలని వారు కోరారు.గ్రామాన్ని అభివృద్ధి పథం లో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మద్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జైస్వాల్,అలివేలి మంగ, గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



విజేత



# టీడీపీలో చేరిన 35 ముస్లిం కుటుంబాలు

## -ఆత్మీయ ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## -అభివృద్ధికి ఆకర్షితులై ఇంటూరికి మద్దతు -ఉలవపాడులో బలం పుంజుకున్న తెలుగుదేశం

ఉలవపాడు, ఉలవపాడు మండలం ఉలవపాడు గ్రామానికి చెందిన 35 ముస్లిం కుటుంబాల వారు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే పసుపు కండువాలు కప్పి ఆత్మీయంగా పార్టీలోకి ఆహ్వానించారు .ఉలవపాడు పంచాయతీ 7వ వార్డు సభ్యుడు రఫీ సహా పార్టీలో చేరిన వారంతా మొదటినుంచి వైసీపీకి మద్దతుగా ఉన్నారు. కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న నిరంతర అభివృద్ధికి ఆకర్షితులై తామంతా టిడిపిలో చేరినట్లు వారంతా తెలియజేశారు. ఇకనుంచి ఇంటూరి నాగేశ్వరరావు వెంటే నడుస్తామని, టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఆయా కుటుంబాల్లోని మహిళలంతా కార్యక్రమానికి



తరలివచ్చారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కూటమి ప్రభుత్వంలో పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కొత్తగా కొత్తగా పార్టీలో చేరిన వారందరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. ఉలవపాడు గ్రామానికి చెందిన



పంచాయతీ వార్డు సభ్యుడు షేక్ రఫీతో పాటు 30 ముస్లిం కుటుంబాలు, ఎద్దు మాల్యాద్రి, జెట్టి కోటిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ బాబు, వెల్డింగ్ ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# లకుడారం సర్పంచ్ పై దాడిని ఖండించిన మర్కూక్ బిఆర్ఎస్ సర్పంచ్ లు

అక్షర విజేత గజ్వేల్:బిఆర్ఎస్ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల లపై దాడి చేస్తే సహించేది లేదు అని మర్కుక్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ అన్నారు. మర్కుక్ మండల కేంద్రంలో మండలంలో గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచ్ లు కీలక సమావేశం ఏర్పరచుకున్నారు. ఇటీవల జరిగిన లకుడారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన శిల్పా నర్సింలు అభ్యర్థి గెలుపొందిన విషయం విధితమే. కాగా జనవరి ఒకటవ తేదీన కొందరు కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ , వార్డు మెంబర్లు బి ఆర్ ఎస్ అభ్యర్థులే గెలవడంతో అది జీర్ణించుకోలేక దాడికి పాల్పడడం సిగ్గుచేటు మండిపడ్డారు. అధికారంలో ఏ పార్టీ శాశ్వతం కాదని వచ్చే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఈ విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ నాయకులు మెదులుకోవాలంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బుల్లె రాణి మల్లేశం, నరిగే సత్తమ్మ రమేష్ దుబ్బాసి భవాని బాలకిషన్, భారతి శ్రీనివాస్ శ్యామల ప్రవీణ్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్యాలెండర్ ఆవిష్కరణ

కందుకూరు, :ABRSM 2026 క్యాలెండర్ విడుదల చేసిన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ & కరెస్పాండంట్ డాక్టర్ విజయ శ్రీనివాస్, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ దేశావ్యాప్తంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ సంస్థలలో ఉపాధ్యాయుల కోసం వారి సంక్షేమం కొరకు పని చేసే సంస్థ, ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ల ాాదీ=ావీ ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ ముప్పా లక్ష్మణ రావు అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రొఫెసర్ ఆషా మాధవి పాల్గొన్నారు.





# పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన తహసీల్దార్ బాలకిషోర్



గుడ్లూరు, :ప్రభుత్వ ఆదేశానుసారం జనవరి 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు జరుగనున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిమిత్తం, మండలంలోని పలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బాలకిషోర్ తెలిపారు. షెడ్యూల్లో తెలిపిన వివరాలు ప్రకారం ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. రొండోరోజు వెంకంపేట గ్రామంలో మొత్తం 372 పాస్ పుస్తకములు వచ్చినవి అందులో అన్ని కరెక్ట్ గా ఉన్నవి, 293 , కొన్ని తప్పులు ఉన్నవి 79, కరెక్ట్ గా ఉన్నవి సంబంధిత రైతులకు పంపిణీ చేసారు. 9వ తేదీ వరకు పంచాయతీలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదస్సులు ఉపయోగించుకుని, పాత పట్టాదారు పాసుపుస్తకాలు సదస్సులలో ఇచ్చేసి, కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారకానిపాడు పిఎసిఎస్ చైర్మన్ నరాల మాలకొండా రెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జున ,ఆర్ ఐ అశోక్ రెడ్డి, విఆర్ఓ జాకిర్, ఏఓ రవికుమార్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఐ జి.సుబ్బారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్యక్షులు వెలిచర్ల ప్రభాకర్ రావు

ఉలవపాడు, , జనవరి :-03ఉలవపాడు మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ తరుపున ఉలవపాడు మండల ఎస్ ఐ జి. సుబ్బారావు ని కలసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం శాలువాతో సన్మానించి పూల బొకే అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీలర్స్ అసోసియేషన్ ఆధ్యక్షులు వెలిచర్ల ప్రభాకరావు, సయ్యద్ షాజహాన్, కోసూరి శ్రీ రాములు, మర్రిబోయిన శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో కొర్టికల్ పాఠశాల విద్యార్థి ప్రతిభ....



అక్షరవిజేత మామడ: మండలం లోని కొరటికల్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థి ఓలుగుల కార్తీక్ ఇటీవల వికారాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు రెండో స్థానం లో నిలిచింది. జట్టులో మెరుగైన ప్రతిభ కనబరిచిన కార్తీక్ ను పలువురు అభినందించారు. తమ కొడుకులోని ప్రతిభను గమనించి రాష్ట్రస్థాయిలో వెళ్లేలా సహకరించిన ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణారెడ్డి పీఈటీ పోశెట్టి లకు ధన్యవాదాలు తెలిపారు. కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశస్థాయిలో ఆడి బంగారు పతకం సాధించాలన్నది తన కోరిక అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# ఎస్ టి యూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు : స్టేట్ టీచర్స్ యూనియన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో యూనియన్ కందుకూరు జోన్ కన్వీనర్ గద్దగుంట వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు, సభ్యులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ ఎగ్జామ్ నుండి మినహాయించేలా, మరియు సి పి ఎస్ రద్దు చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నాయకులు ఎమ్మెల్యేని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, యూనియన్ నాయకులకు సభ్యులకు నూతన సంవత్సర మరియు శు భా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చేతల వెంకటేశ్వర్లు గవిని శివశంకర్, నాయకులు మేకల మోహన్ రావు, పతకమూ కిష్టయ్య, మల్లికార్జునరావు,జాన్ , కొనిజేటి శ్రీనివాసరావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# గుడ్లూరులో పారిశుద్ధ కార్మికులకు దుప్పట్లు చేతి గ్లౌజులు పంపిణీ



గుడ్లూరు గుడ్లూరు మండల కేంద్రంలో నేత్రపురి శ్రీరామ సేవక్ అధ్యక్షతన సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధాత యశస్విని జొన్నలగడ్డ సహకారంతో ప్రతిరోజు వేకువజామున చలిని కూడా లెక్కచేయకుండా రోడ్లను శుభ్రం చేస్తూ ఉండే పారిశుధ్య కార్మికులకు సహాయపడాలనే సదుద్దేశంతో రగ్గులను, చేతి గ్లౌజులను పంపిణీ చేయడం జరిగినది. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆలోచించి నిరాశ్రయులకు సహాయం చేయాలని సంకల్పంతో సనాతన పౌండేషన్ పనిచేస్తుందని ఇటువంటి కార్యక్రమానికి సహకరించి ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు పోతున్న యశస్విని జొన్నలగడ్డ కి సనాతన ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సనాతన పౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి. నారాయణరావు, గుడ్లూరు మండల కన్వీనర్, నేత్రపురి శ్రీరామసేవక్ నిర్వాహకులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, మరియు ఎయిర్టెల్ చిన్న, ఇన్నమూరి గరటయ్య, గుడ్లూరు పంచాయతీ కార్యదర్శి నరేష్ , స్కందపురి జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుర్రం ఆదినారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు..



# ఇంటూరి సందీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి హరిబాబు



ఉలవపాడు, జనవరి:-03కందుకూరి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు ఇంటూరి సందీప్ కి జన్మదిన శుభాకాంక్షలు ఈ జన్మదిన వేడుకలలో భాగంగా నేడు జరుగు ఉచిత కంటి వైద్య శిబిరన్ని కందుకూరు నియోజకవర్గ చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ఇంటూరి సందీప్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా ఆత్మకూరు మండలం కుమ్మరపాలెం గ్రామా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి హరిబాబు.

# సందీప్ జన్మదినం సందర్భంగావిద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ప్యాడ్లు పంపిణీ



కందుకూరు, కందుకూరు పట్టణం సుల్తాన్ మొహిద్దిన్ నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శనివారం వార్డు తెలుగుదేశం నాయకులు వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఇంటూరి సందీప్ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్, పెన్సిల్స్, నోట్ బుక్స్ మరియు స్వీట్స్ పంచడం జరిగింది ఈ సందర్భంగా సందీప్ కి విశేష్ తెలియజేస్తూ కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు ఆల్ భాష, ఉత్తమ కార్యకర్త ఎన్ మాల్యాద్రి, మాజీ వార్డ్ అధ్యక్షుడు సుధా, మరియు సత్యం పాల్గొన్నారు.

# కావలి వ్యవసాయ మార్కెట్‌లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు..

## -రైతుల సమస్యలపై నేరుగా అడిగి తెలుసుకునే ఎమ్మెల్యే..





కావలి ;నెల్లూరు జిల్లా,కావలి వ్యవసాయ మార్కెట్‌లో కావలిశాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులనుసమగ్రంగా పరిశీలించారు.రైతులకు అందుతున్న సదుపాయాలు, కొనుగోలు విధానం, ధరల నిర్ణయ ప్రక్రియ, తూకాల్లో పారదర్శకత వంటి కీలక అంశాలపై మార్కెట్ అధికారులు వద్ద నుంచి ఎమ్మెల్యే వివరాలు అడిగితెలుసుకున్నారు.మార్కెట్ యార్డులో పంటలు తీసుకొచ్చే రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకునేందుకు ఎమ్మెల్యే రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. తూకాల్లో అవకతవకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే సహించేది లేదని అధికారులనుహెచ్చరించారు.మార్కెట్ యార్డులో శుభ్రత లోపాలు ఉన్న ప్రాంతాలు,మౌలిక సదుపాయాల కొరత ఉన్న ప్రదేశాలను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్వయంగా పరిశీలించారు.తాగునీరు, మరుగుదొడ్లు,వేటింగ్ షెడ్లు, పార్కింగ్ వంటి సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని గుర్తించి,తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"రైతుల కష్టాలను ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుంటోంది. రైతులకు అనుకూలంగా మార్కెట్ నిర్వహణ ఉండాలి.కావలి వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం"అని తెలిపారు.అనంతరం మార్కెట్ అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ డైరెక్టర్‌తో ప్రత్యేకంగా చర్చించారు.మార్కెట్ ఆధునీకరణ,మౌలిక సదుపాయాల విస్తరణ, పారదర్శక కొనుగోలు వ్యవస్థ అమలుపై కీలక సూచనలు చేశారు.

# డాక్టర్ జి.డి.డి దివాకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..








.కావలి :కావలి పట్టణం జాయ్ లూస్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో పి.ఏ.బి.సి.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏడు రాష్ట్రాల సంఘాల నాయకులు రెవ డాక్టర్ జి.డి.డి దివాకర్ జన్మదిన వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకి రెవ డాక్టర్ జి.డి.డి దివాకర్ తో పాటు సంఘ నాయకులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రెవ డాక్టర్ జి.డి.డి దివాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్వయంగా పాల్గొని దివాకర్ ని అభినందిస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ,"దివాకర్ అన్న అంటే నాకు ఎంతో ఇష్టమని.నా రాజకీయ జీవితంలో నాగెలుపు కోసం ఆయనఎంతో కృషి చేశారు. ఆయన చేసిన మేలును నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను.సొంత ఊరు కోసం ఏదో ఒకటి చేయాలనే తపన కలిగిన వ్యక్తి దివాకర్.అలాంటి వ్యక్తి జీవితంలో ఇలాంటి సంతోషకరమైన సందర్భంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉంది"అని అన్నారు.రెవ డాక్టర్ జి.డి.డి దివాకర్ మాట్లాడుతూ,తన జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సేవలో ఎప్పుడూముందుండే ఎమ్మెల్యేనాయకత్వంలో కావలి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, పాస్టర్లు,కార్యకర్తలు,అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రెవ డాక్టర్ జి.డి.డి దివాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

# రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

## -ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ఆలమూరు, ప్రభుత్వ నూతనంగా అందిస్తున్న రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు రైతన్నల ఆస్తులకు పరిరక్షణగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం చింతలూరులో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ గ్రామసభలు, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతుల యాజమాన్య హక్కులను కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని అన్నారు. ఆ దుర్మార్గపు చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసిందన్నారు. పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా వ్యవహరించిందని అన్నారు. జగన్ తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకల పాసు పుస్తకాలు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామన్నారు.ప్రతి పట్టాదారు పాసు పుస్తకం మీద క్యూఆర్ కోడ్ ఉందని ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మీ భూమి లొకేషన్ ఎక్కడ ఉందో తెలుస్తుందని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించి డిజిటలైజేషన్ చేసి భూ యజమానుల హక్కులు పరిరక్షించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో తలెత్తిన రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్, బస్ స్టాండ్‌లలో కట్టుదిట్టమైన పోలీస్ తనిఖీలు





.ప్రకాశం జిల్లాలోప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు రైల్వే స్టేషన్ మరియు బస్ స్టాండ్‌లలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులు అధికంగా ఉండే ఈ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలుగా ఈ తనిఖీలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా విధులు నిర్వహించారు. ప్రయాణికుల రాకపోకలపై నిఘా ఉంచడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులను విచారించి, సామాన్లు, బ్యాగ్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ప్రయాణికులతో మాట్లాడి భద్రతాపరమైన సూచనలు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.ఈ తనిఖీల ద్వారా నేరాలను ముందస్తుగా అడ్డుకోవడంతో పాటు, ప్రజల్లో భద్రతపై నమ్మకం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు పటిష్టంగా కొనసాగేందుకు ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు.



# త్రాగునీరు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత

## -: జీర్ల పల్లి సర్పంచ్ అమరేశ్వరి శివమణి



ఝరాసంగం (ప్రతినిధి)గ్రామంలో తాగునీరు పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సర్పంచ్ అమరేశ్వరి శివమణి తెలియజేశారు. ఝరాసంగం మండల పరిదిలోని జీర్ల పల్లి లో శుక్రవారం పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా జేసిబి తో పరిశుభ్రత కార్యక్రమం మరియు సింగిల్ పేజ్ మోటార్ బింగించి త్రాగు నీరు సమస్య పరిష్కారం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డులో తాగునీరు ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తాను అన్నారు.. గ్రామ ప్రజలు తమపై నమ్మకంతో గెలిపించారని దానికి గ్రామ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి నెరవేర్చేలా అందరం కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే గ్రామంలో పారిశుధ్యం పనులు మొదలుపెట్టడం జరిగిందన్నారు. మొదట గ్రామంలో ఏ ఏ సమస్యలు ఉన్నాయి ఆయా వార్డు సభ్యులు గుర్తించాలన్నారు. సమస్యలను ఒకటి తర్వాత ఒకటి నెరవేర్చుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని సభ్యులకు సూచించారు. వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకోరావాలి అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కావలి పట్టణంలో ఏఆర్ ఫ్యాషన్స్ షాప్ షాపును రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి...

కావలి, :కావలి పట్టణం 8వ వార్డు చింతం వారి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ ఫ్యాషన్స్ షాప్ ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి షాప్ యజమాని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి షాప్ యజమానిని అభినందిస్తూ,వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని పేర్కొన్న ఎమ్మెల్యే , ఇలాంటి వ్యాపారాలు పట్టణ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు.వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి మంచి పేరు సంపాదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,వార్డు ప్రజలు, వ్యాపారవర్గాల ప్రతినిధులు పాల్గొని షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.ఏఆర్ ఫ్యాషన్స్ షాప్ ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది.

# పెద్ద వాహనాలకు ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు పట్టణంలోకి అనుమతి లేదు

కందుకూరు, :కందుకూరు పట్టణ ప్రజలకు కందుకూరు పట్టణ పోలీస్ వారు తెలియజేయడం ఏమనగా కందుకూరు పట్టణంలో రోడ్డు డివైడింగ్ పనులు మొదలైన కారణంగా, పనులకు ఆటంకం కలగకుండా ఉండుటకు గాను 4 వ తేదీ నుండి కందుకూరు పట్టణం లోనికి పెద్ద వాహనాలను(వఎజ్ూఎ lorries, loaded lorries, cement lorries, parcel lorries, పొట్టు లారీలు, పొట్టు ట్రాక్టర్లు, కట్టెల ట్రాక్టర్లు , టిప్పర్లు ) ఉదయం 08.00 గంటల నుండి రాత్రి 08.00 గంటల వరకు నిషేధించడమైనది.అలాగే పామూరు బస్టాండ్ నుండి గుడ్లూరు రోడ్డు జంక్షన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల వారు , పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి క్లబ్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల వారు తమ షాపుల ముందు పార్కింగ్ చేయు వాహనాలను క్రమబద్ధంగా ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేసుకోవలసిందిగా తెలపడం అయినది. తోపుడు బండ్ల వారు తోపుడు బండ్లను రోడ్డులో పెట్టకుండా సహకరించవలసిందిగా కోరడమైనది.కావున ప్రజలందరూ కందుకూరు పట్టణం నందు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సహకరించాలని కోరడమైనది.ఎవరైనా నిబంధనలు పాటించకుండా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించినట్లు అయితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని కందుకూరు సీఐ అన్వర్ భాష తెలిపారు.

# నూకాంబికా అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.-

## - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ఆలమూరు, : ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే బండారు నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ వీరి అప్పారావు, ఈవో వీర్రాజు చౌదరి ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ముఖ మండప నిర్మాణానికి చింతలూరు గ్రామానికి చెందిన గన్ని సూర్య ప్రభాకర చౌదరి (సూరి బాబు), వెంకటరమణ దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రూ.1,00,116లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వీరి అప్పారావు, కార్యనిర్వాహణాధికారి ఉండవల్లి వీర్రాజులకు అందజేశారు. దాతలను ఎమ్మెల్యే అభినందించారు.

# జనార్ధన స్వామి దర్శనం పూర్వజన్మ సుకృతం.

ఆలమూరు, : ధనుర్మాసంలో నవ జనార్ధనులను దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆలమూరులో ఉగ్రముద్ర రూపంలో నాలుగవ జనార్ధునిగ కొలువైయున్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారిని ఎమ్మెల్యే బండారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారును ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేంద్ర కుమార్, ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకర్చార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారుకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న చైర్మన్ బైరిశెట్టి రాంబాబును ప్రత్యేకంగా అభినందించి ఎమ్మెల్యే బండారు సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదల సత్తిబాబు, వంటిపల్లి పాపారావు, వంటిపల్లి సతీష్ కుమార్ ఈదల రాంబాబు, బొబ్బా రాంబాబు, ఈదల నల్లబాబు, రామానుజనుల శేషగిరిరావు, కేతా రాంబాబు, మానేపల్లి శ్రీనివాస్, భావన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాటికాయల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

## -మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన వార్డు మెంబర్లు

ఉమ్మడి వరంగల్ జిల్లా జనవరి 3హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ 3వ, 8వ వార్డు సభ్యులు పట్ల రమేష్, బొల్లెపాక అనిత సంపత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులతో కేకు కట్ చేయించి వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీ మాట్లాడుతూ, మహిళా విద్యకు సావిత్రి భాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో విద్య ద్వారా మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఆమె చేసిన కృషి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. వార్డు సభ్యులు పట్ల రమేష్, బొల్లెపాక అనిత సంపత్ మాట్లాడుతూ, మహిళల విద్యాభివృద్ధికి సావిత్రి భాయి పూలే చూపిన దారి ప్రతి ఒక్కరూ అనుసరించాలని తెలిపారు. విద్యే సమాజ పురోగతికి మూలాధారమని, విద్యార్థులు



లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్ కుమార్, వసుందర, శ్రీనివాస్, రాజు, ఇందిరాణి, కల్యాణ్, పీఎస్ హెచ్ఎం వెంకటేశ్వరరెడ్డి, రాజు, హేమలత, గ్రామ యువకులు బొల్లెపాక రమేష్, ప్రవీణ్, నవీన్, నల్ల సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారీశక్తి సంస్థ అధ్యక్షురాలు జ్యోతి పండాల్‘ను సన్మానించిన బీసీ మహిళా సంఘం



జహీరాబాద్)తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నారీశక్తి సంస్థ అధ్యక్షురాలు, జహీరాబాద్ నియోజకవర్గం ముద్దుబిడ్డ జ్యోతి పండాల్‘ను బీసీ మహిళా సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మహిళా నాయకురాలుగా మహిళల హక్కుల పరిరక్షణ, రాజకీయ నాయకురాలిగా నిస్వార్థ ప్రజాసేవ చేస్తున్న నారీశక్తి సంస్థ అధ్యక్షురాలు జ్యోతి పండాల్ సామాజిక సేవను గుర్తించిన బీసీ మహిళా




సంక్షేమ సంఘం శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శ్రీమతి సావిత్రిబాయి పూలే అవార్డుతో ప్రజాబంధు జ్యోతి పండాల్‘ను సత్కరించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. శ్రీమతి సావిత్రిబాయి పూలే అవార్డ్ సన్మాన గ్రహీత జ్యోతి పండాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి, శ్రీమతి సావిత్రిబాయి పూలే నిస్వార్థ



దేశభక్తిని స్మరించుకుంటూ.. శ్రీమతి సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, ఆధునిక విద్యావేత్తగా, కుల వివక్షకు వ్యతిరేకంగా, స్త్రా విముక్తి కోసం, వితంతు పునర్వివాహాల కోసం కృషిచేసిన ఆదర్శమూర్తని, ‘సత్యశోధక్ సమాజ్‘ కార్యకలాపాలతో “భారతదేశ స్త్రీవాద పితామహురాలు“గా ప్రజల హృదయాల్లో కొలువైన ప్రజానాయకురాలని, దళిత బహుజన, స్త్రీ జనోద్ధరణకు మరియు మహిళా సాధికారతకు తమ జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తని, తమ జీవితమంతా మహిళల హక్కుల పరిరక్షణ కోసం నిస్వార్థంగా కృషిచేసి భారతదేశ మహిళల కీర్తిప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేసి మహిళలకు గర్వకారణంగా నిలిచిన మహా నాయకురాలని, మానవతా విలువల కలిగిన మాతృమూర్తి శ్రీమతి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ బిసి మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే అవార్డును వరుసగా మూడవ సారి అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# మల్లి గ్రామంలో కంపెనీ ఏర్పాటు వద్దు

## -పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తుల స్పష్టమైన నిరసన

## -ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్‌కు వినతి పత్రం




న్యాల్కల్)సంగారెడ్డి జిల్లా, న్యాలకల్ మండలం మల్గి గ్రామంలో శనివారం నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మల్గి గ్రామంలో కంపెనీ ఏర్పాటు చేయకూడదని కోరుతూ ఐఎన్‌హెచ్ఆర్‌పీసీ నాయకులకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో పరిశ్రమ ఏర్పాటు వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలు, వ్యవసాయం తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు మాట్లాడుతూ, ప్రజల సమ్మతి లేకుండా కంపెనీలు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల జీవన హక్కుల రక్షణే ఐఎన్‌హెచ్ఆర్‌పీసీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మల్గి గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్‌కు సంస్థ పూర్తిస్థాయిలో మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు మాట్లాడుతూ, గ్రామస్తుల అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవించాలని, ప్రజల ఆరోగ్యం కంటే పరిశ్రమలు ముఖ్యమని భావించడం సరికాదన్నారు. అవసరమైతే ఉన్నతాధికారులు, ప్రభుత్వ విభాగాల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, గ్రామస్తుల విజ్ఞప్తిని సంబంధిత అధికారులకు అందజేసి కంపెనీ ప్రతిపాదనను రద్దు చేసే దిశగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, రాష్ట్ర కార్యదర్శి కజమార్, ఆనంద్ , మేడ్చల్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబు రావు, డాక్టర్ ఓంప్రకాష్, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కంపెనీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామంలో పరిశ్రమ ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని గ్రామస్తులు స్పష్టంగా తెలియజేశారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారుల బృందం



మనూర్)మనూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లోని పాఠశాలలను ఉపాధ్యాయుల బోధన తీరును, పాఠశాల రికార్డులను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా అధికారుల బృందం. ప్రాథమిక పాఠశాల శెల్గెర పాఠశాలలో శనివారం జిల్లా పరిశీలన బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ జి. ప్రదీప్ కుమార్, యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనశీ, టాయిలెట్స్ ,పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు, పాఠశాలలో ప్రతి తరగతికి, ప్రతి సబ్జెక్టుకు సంబంధించినటువంటి అన్ని టి.ఎల్.ఎమ్ కూడా అందుబాటులో ఉపయోగంలో ఉండడం విశేషం. ఉపాధ్యాయుల పనితీరు సంతృప్తిగా ఉందని జిల్లా అధికారులు సంతృప్తి వ్యక్తపరిచారు, అందరూ ఉపాధ్యాయులు కూడా ఎఫ్ ఎల్ ఎన్ పద్ధతులను పాటిస్తూ చక్కని బోధన కనబరుస్తున్నారు., రాజేష్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్ని రకాల రికార్డులను మెంటెన్ చేస్తు మిగతా ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉంటున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కూడా ప్రధానోపాధ్యాయులకు సహకరిస్తూ, చక్కని బోధన కనబరుస్తూ పాఠశాలను మండల స్థాయిలో ఉన్నత స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నారు. విద్యార్థులకు సామర్థ్యల ఆధారంగా బోధించి, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు జిల్లా అధికారులు సూచించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ జి .రాజేష్ కుమార్ ఉపాధ్యాయులు ఎం .వీరయ్య,డి. నర్సింలు, ఎస్ .రాములు, బి. విట్టల్ అందరూ పాల్గొనడం జరిగింది

# గ్రామాలను అభివృద్ధి చేసి ఉత్తమ అవార్డులు సాధించాలి

## -నూతన ఎస్సీ ఎస్టీ సర్పంచ్ లకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పిలుపు

నిజాంపేట)గ్రామాలను అభివృద్ధి చేసి ఉత్తమ అవార్డు లు సాధించి సర్పంచ్ లు ప్రజల మన్ననలను పొందాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపునిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ ( డిబిఎఫ్) మెదక్ జిల్లా ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 195 వ జయంతోత్సవం సందర్భంగా శనివారంనాడు రామయంపేట, నిజాంపేట సర్పంచ్ లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే,చిత్ర పటాశీ కు కమిషన్ చైర్మన్ పూల మాలలు వేశారు.అనంతరం సర్పంచ్ లను,అధికారులను చైర్మన్ సన్మానించారు. ఈ సందర్ంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ



జాతీయ గ్రామీణ ఉపాధి హమి పథకం నిధుల ద్వారా అంగన్ వాడి భవనాలు,పాఠశాలలకు ప్రహరి గొడలు,స్మశాన వాటికలు పల్లెపకృతి వనాల కొసం తీర్మానం చేసి యంపిడిఒ ద్వారా ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరు చేసుకొవాలన్నారు.భారత దేశ మొట్టమొదటి మహిళ టిచర్ సావిత్రి బాయి పూలే బాటలో ప్రయాణించి గ్రామాలలో డ్రాపౌట్ లు లేకుండా పిల్లలందరు బడిలో వుండె విధంగాచూడలన్నారు.

# అందరు నా వారే అంటూ ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ చల్మెటి నరేందర్

నిజాంపేట. 03 జనవరి.నిజాంపేట్ మండల కేంద్రంలో గత మంగళవారం బండారి రాజవ్వ



(80) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ సర్పంచ్ చల్మేటి నరేందర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు దినకర్మ నిమిత్తం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గేరిగంటి బాబు, పప్పుల సిద్ధరాంరెడ్డి, ఆముద రాజు, కొమ్మాట సుధాకర్, తాడెం మల్లేశం, తాళ్లపల్లి కిషోర్, బండారి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా భవానిమాత యజ్ఞం

జహీరాబాద్, జనవరి 3:)లోకకల్యాణార్థం జహీరాబాద్ పట్టణంలోని హోతి (కె ) శివారులోని సత్వార్ గుండెరావు జామతోటలో వెలసిన శ్రీ భవాని మాత, మహేశ్వరి మాత ఆలయంలో శనివారం నాడు కుడుంబల్ ఆయి సంకల్పించిన భవాని మాత మహాయజ్ఞం అత్యంత శోభాయమానంగా జరిగింది. పుష్య మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా స్థానిక వేదబ్రాహ్మణోత్తములు శ్రీ వేణు భట్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ మహా యజ్ఞం జరిగింది. ఆలయ పూజారి శ్రీమంత్, జగదాంబలతో వేద మంత్ర ఉచ్చారణలతో యజ్ఞ క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాలతో పాటు భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ మహా యజ్ఞ క్రతువులో శివాజీ జాదవ్, స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, అప్పం ప్రభు, దార మధు, ఎన్నం రఘు, బెజగం సత్యనారాయణ, హరిపాల్, లక్ష్మయ్య,నాగరాజ్, సంతోష్, నర్సింహారెడ్డి, తాండూర్ హరి, మెదక్ సుధాకర్, మాణిక్యం, మల్లేష్లతో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉపాధి'ని నీరుగార్చేందుకే వీబీ జీ రామ్ జీ పథకం

కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలిలేబర్ కోడ్ లు రద్దు చేయాలిరైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు



నారాయణ ఖేడ్)పేదల కడుపుకొట్టేలా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, వాటిని ఉద్యమాలతో తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు నేడు సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ, రైతు, వ్యకస సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చేందుకు వీబీ జీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చిందని విమ ర్శించారు. మహత్మాగాంధీ పేరును తొలగించడం తో పాటు ఉపాధిహామీ చట్టానికి నిధులు తక్కువ చేసి పేదలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల కడుపుగొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేట్పరం చేసి పేదలపై భారం మోపేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉత్పత్తిరంగంలో కీలకంగా ఉండే కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి తూట్లు పొడిచేందుకు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని చెప్పారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. లేబర్కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసం ఘాలు, కార్మికులు, రైతులు వ్యవసాయకూలీలు పెద్దఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో వ్యకస జిల్లా కార్యదర్శి యం నర్సింలు,సీఐటీయూ నారాయణ ఖేడ్ యన్ రమేష్, ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు



## భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘసంస్కర్త... సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా

**- అంబేద్కర్ పూలే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రహీం**

(ప్రతినిధి నారాయణ ఖేడ్) అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ పూలే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా అంబేద్కర్ పూలే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రహీమ్, ఎస్సీ , ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూసావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వానికై పోరాడుదాం మహిళలు, దళితులు, శూద్రులు చదువు పొందకూడదనే కఠినమైన కాంక్షలు ఉన్న కాలంలో వాటన్నింటినీ చేదించి విద్య మాత్రమే విముక్తి మార్గమని రూపించిన ధైర్య శీలి సావిత్రిబాయి పూలే అణచివేత, అవమానం, అపహాస్యం వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ సమానత్వం, మానవత్వం, న్యాయం అనే విలువల కోసం ఆమె అరుపెరుగని పోరాటం చేశారుకుల, లింగ, సామాజిక వివక్ష నుండి విముక్తి పొందాలంటే చదువే ఆయుధం గా పోరాడారు. బాలికల విద్య, దళితుల చదువు, వితంతువుల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప సంఘసంస్కర్త ఆధునిక విద్యా భారతి వైతాళికురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా విప్లవ నివాళ్లు అర్పిద్దాం.. ఆమె ఆశయ స్ఫూర్తి కై పోరాడుదాం అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో అంబేద్కర్ భవన్ ఇంచార్జి బీమా సేన, బిఎస్పి తాలూకా అధ్యక్షులు పండరి,నాయకులు తుకారాం, విట్టల్, శాంతప్ప ఔదత్పూర్, శంకర్ నాగల్ గిద్ద తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు - :సర్పంచ్ కాశి బస్వరాజ్ పాటిల్

రాయికోడ్ 03 డిసెంబర్)సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని రాయిపల్లి (చెర్ల ) గ్రామంలో శనివారం నాడు గ్రామ సర్పంచ్ కాశి బస్వరాజ్ పాటిల్ గ్రామంలోని వివిధ వార్డ్ లలో పరిశీలించి రాబోయే రోజుల్లో త్రాగు నీటి సమస్యలు తలెత్త కుండా నీరు వృధాగా పోకుండా తెరిచి వున్నా నల్లాలకు మూతలను బిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రేఖ, ఉప సర్పంచ్ తుమ్నూర్ సుజాత –అంజయ్య, యువ నాయకులు మల్లు పటేల్, వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## మురుగు కాల్వను పరిశీలించిన ఏఈ

రాయికోడ్ 03 డిసెంబర్)సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కాలువలు సరిగ్గా లేక చాలరోజులుగా దుర్గంధం వెదజల్లుతూ ప్రధాన రహదారిపై నుండి మురుగు నీరు పారుతుండడంతో వాహనదారులు, దుకాణాదారులు, ఇంటి యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో గ్రామ సర్పంచ్ బలమ్మోళ్ల రాధాతుకారం,పంచాయతీ కార్యదర్శి శివశంకర్ తో కలిసి శనివారం అసిస్టెంట్ ఇంజనీరింగ్ (ఏఈ) దేవయ్య కాలువను పరిశీలించారు,ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపడతామని అలాగే గ్రామంలో ఎక్కడైనా ఇలాంటి సమస్యలు ఉంటే సర్పంచ్ కు,పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## పిఆర్టియూ నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ





రాయికోడ్ 03డిసెంబర్)సంగారెడ్డి జిల్లా రాయికోడ్ కేంద్రం లోని మండల వనరుల కేంద్రంలో శనివారం నాడు మండల విద్యాధికారి మానయ్య ఆధ్వర్యంలో పిఆర్టియూ టిఎస్ (తెలంగాణ ప్రోగ్రెసివ్ రికగనిస్డ్ టీచర్స్ యూనియన్) నూతన సంవత్సర క్యాలెండరు ను ఆవిష్కరించడం జరిగింది. అదేవిదంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పంపాడ్ లో కూడ పిఆర్టియూ క్యాలెండర్ ను మండలం అధ్యక్షులు యాదవులు, రాష్ట్రఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల అసోసియేట్ అధ్యక్షులు విజయకుమార్,ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ఎం సంగీత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌజన్య,పాండురంగ రెడ్డి, నటరాజ్, సిఆర్పి దత్తు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయుని లు తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా

. నాగల్ గిద్ద)నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ధ గ్రామ మండల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్ అధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి ఘనంగా జరిగింది. సావిత్రిబాయి జయంతి వేడుకలు సందర్భంగా పాఠశాలలో బోధిస్తున్న మహిళా ఉపాధ్యాయరాలైన వేంకట లక్ష్మి,శ్వేత, శేశికళకు శాలువాతో ఘనంగా సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ మల్గే రాజు, మాజీ ఎంపీటీసీ తాజా ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ ప్రధానోపాధ్యాయులు గణపతి చౌహన్ మాట్లాడుతూ అడబిడ్డలకు విద్యా ప్రదాత మహిళా చైతన్య స్ఫూర్తిస్త్రీల హక్కులకై పోరాడిన అదర్శమూర్తి,సామాజిక రుగ్మతలపైసాంఘిక దూరాచారాల నిర్మూలనకు పోరాడిన ధీరవనిత తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సంఘసంస్కర్తవిద్యావతి కవయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహామహురాలికి ఇవే మా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, లక్ష్మణ్, నర్సిములు, మండల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ రఫీ, లాలూ ముదిరాజ్, అనిల్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆ మహనీయురళి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించినారు.



## 195 వ సావిత్రి భాయి ఫూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

పుల్కల్ (ప్రతినిధి) సావిత్రి భాయ్ ఫూలే 195వ జయంతిని పురస్కరించుకొని ఉస్మానియాయూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో..జైభారత్ సామాజిక విప్లవ రణభేరి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఖదిజ్ఞాసి డా. ముప్పారం ప్రకాశం పాల్గొన్నారు. దేశంలో రాష్ట్రంలో మహనీయుల ఆశయాలు ఆలోచనలు తిరోగమానంగా అవుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సావిత్రి భాయ్ ఫూలే ఆలోచన ముందుకు తీసుకుళ్తున్న యూనివర్సిటీ విద్యార్థి నాయకులను అభినందించారు... యూనివర్సిటీ కేంద్రంగా మహనీయులు ఆశయాల సాధనకై హక్కుల ఉద్యమం నిర్మించాలని.. అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఎఫ్ ఎల్ యు యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్, జైభారత్ తెలంగాణ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి గణేష్ గల్లా, డి బి ఎస్ ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ దర్శన్, ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య, వివిధ విద్యార్థి ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకై ఉద్యమిద్దాం

### -కెవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పి,అశోక్

. నారాయణ ఖేడ్)నారాయణఖేడ్ కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం లో ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిసావిత్రిబాయి ఫులేజయంతిని ఘనం నిర్వహించడం జరిగింది అనంతరం వారి చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా ప్రధానకార్యదర్శి పి, అశోక్, సామాజిక ఉద్యమం సివియర్ డివిజన్ అధ్యక్షులు సాయిలు, అంబేద్కర్ పూలే సెవ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాహిం, అంబెడ్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు కన్షీరాం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నరసింహులు,జె,సంతోష్, భీమ్ ఆర్మీ డివిజన్ అధ్యక్షులు ఎం,తూకరం, సామాజిక సంఘాల నాయకులు లింగం, రాములు,అజర్ ఖాన్, రాజ్ కుమార్,విఠల్ రెడ్డి, జగదీష్, విఠల్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకల్లో పాల్గొన్న వై.పండరి

నారాయణ ఖేడ్)నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో 195వ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వై పండరి అనుముల తుకారాం సీనియర్ జర్నలిస్టు విట్టల్ విట్టల్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా

## విద్యార్థులకు కాపీలు ,పెన్నులు పంపిణీ చేసిన సర్పంచ్

నాగల్ గిద్ద)నాగల్ గిద్ధ మండల పరిధిలోని ముక్టపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు శెట్టి అధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్టపూర్ గ్రామ నూతన సర్పంచ్ సుభాస్ చంద్రబోస్ పాల్గొని విద్యార్థులకు లెక్కల కాపీలు, పెన్నులు బహుకరించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబు శెట్టి ని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. సర్పంచ్ సుభాస్ చంద్రబోస్ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికోసం అలుపెరగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సామాజిక కార్యకర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్, జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులైన సంగమేశ్వర్, లింగమేశ్వర్ పాల్గొన్నారు.





# ఘనంగా సావిత్రి బాయి పూలె జయంతి వేడుకలు

రాయికోడ్ 03 డిసెంబర్)రాయికోడ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం, సమానత్వం కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవకారిణి,ఆడ బిడ్డలకు అక్షరాలను పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రి బాయ్ పూలె అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సల్మా,శ్రావణి, శోభ, తులసి తదితరులు పాల్గొన్నారు.

